ఆదివిష్ణు

నాలుగేళ్ళ క్రితం—

ఆ ఊరి కాలేజీలో లోకనాథానికి మంచి సరదాగా ఉండేవాడని పేరు. ఎస్తమానూ గోలచేస్తూ తిరిగేవాడు. అతనంటే చాలా మందికి సదభిప్రాయం లేకపోయినా కొద్ది మంది ప్రాణం పెట్టేసేవారు. ప్రాణం పెట్టే మనుషుల్లో చిరంజీవి మొదటివాడు.

లోకనాథానికి ఎల్లప్పుడూ కుడీ, ఎడమా చెరోవేపు అయిదుగురు చొప్పున మనుషులుంటేనేగాని తోచదు. అతనేక విషయాలమీద ధారాళంగా మాట్లాడేయగల ఘనుడు. అతనేది మాట్లాడినా సరే 'ఔను, యస్స'నే తన ఆత్మీయుల్ని అతను సర్వ సాధారణంగా మెచ్చుకుంటూ ఉండేవాడు.

అతనెక్కువగా చదివేవాడు కాదు. చదువుమీద బద్ధకం, ఇతర విషయాల్లో ఆసక్తి - ఈ రెండూ జాస్తిగా ఉండేవి. ఆ ఊళ్ళో విడుదలయ్యే ప్రతీ సినిమా అతన్ని తప్పించుకు పోయింది కాదు. ఈ సినిమా పిచ్చివల్ల అతను విపరీతంగా పాఠాలకి ఎగనామం పెట్టేవాడు. ఎక్కువ పిరియడ్లే అతనికి హాజరుపడేవి. అయితే, హాజరుపడిన ప్రతి పిరియడ్‌కీ హాజరయ్యేవాడు గాదు. అతని ఆత్మీయుల్లో ఎక్కువ భాగం అతని ఏజంట్లే (ప్రాక్సీలు). ఏ లెక్చరర్సైనా లోకనాథాన్ని కళ్ళచూస్తేనే తప్ప అతను హాజరైనదీ, లేనిదీ తెలిసేదికాదు.

టూకీగా లోకనాథంయొక్క గుణగణాలూ లీలావిలాసాలూ ఇవి. లోకనాథాన్ని అంటిపెట్టుకు తిరిగే చిరంజీవి నెమ్మదస్తుడని లోకనాథం అభిప్రాయం. పాడు కంపెనీలో చేరి తన మంచితనాన్ని ఖర్చు చేసుకుంటున్నాడని ఎక్కువ మంది అనుకునేవారు. లోకనాథం స్నేహం మానుకోమని వాళ్ళు చిరంజీవిని హెచ్చరించినప్పుడు నవ్వేసి,

"ఎవరో పాటు నాకు లోకనాథమూ కావాలి" అనేవాడు.

ఆ కాలేజీకి మంచి విద్యార్థులు హరించినప్పుడు చిరంజీవి నొచ్చుకోనూ లేదు!

చిరంజీవి అద్దెకుండే గదిముందు ప్లీడరు గారిల్లు ఉంది. ఆయనకు పుట్టెడు చెవుడు. కొన్ని సంకేతాల సాయంతో ఆయన ఎదటివాళ్ళ పని అర్థం చేసుకునే వారు. ఆ ప్లీడరుగారింటికి పావలా ఛార్జీఅని రిక్షా వాళ్ళందరూ ఓ ఎగ్రిమెంటు కొచ్చేసినట్టు ఖచ్చితంగా బేరం చెప్పేవారు. సాయంత్రం అయిదున్నర, ఆరు ప్రాంతాల ఆయనకేమీ తోచదు. అప్పుడాయన తెల్లటి దుస్తుల్లో, వేళ్ళ మధ్య వెలుగుతున్న సిగరెట్టుతో సేలసువేపు వెళ్ళేవారు. ఆయనటు వెళ్ళింతర్వాతగాని ఆ యింట్లో ప్రాణికోటికి ఆట విడుపు దొరికేది కాదు. ఆ సమయంలో ఆ యింటి గుమ్మంముందు తళుక్కున మెరుస్తుండేది ఒక అందమైన చుక్క.

ఆ చుక్కమ్మపేరు భానుమతి!

భానుమతి చిరంజీవి వాళ్ళ కాలేజీలోనే చదువుకునేది. కాలేజీకి వెళ్ళేప్పుడు గాని, తలెత్తి పరిసరాలు చూచేదికాదు. అర్జంటు పనున్నట్టు గబగబా అడుగులేయడం భానుమతికి అలవాటు.

చిరంజీవికి ఆడపిల్లలంటే వల్లమాలిన భయంలాటి గుణం. వాళ్ళెదైనా మాట్లాడటం వింటే సిగ్గు. అందమైన ఆడపిల్లకి దెబ్బ తగిలితే బాధ. అప్పుడు ముక్కు చీదుకుంటే అసహ్యం. భూమ్మీద మనోహరమైన సృష్టి ఆడజాతని అతని ఉద్దేశం. మనోహరమైన ఈ సృష్టి సర్వదా మనోహరంగానే వుండాలనేది అతని సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ని మెచ్చుతునకగా భాసిల్లేది ఎదురింటి భానుమతి!

ఈ భానుమతిని కాలేజీలోనే తీరుబడిగా చూచేందుకు వీలు చిక్కేదికాదు. ఇంటి



త్రిప్పండి

గ్గిర. అద్దెగది కిటికీ వారగా కుర్చీలో కూర్చున్నప్పుడు సాయంత్రం ఆరు గంటలకి భానుమతి కనుపించేది. అప్పుడతని మనసు గాల్లో తేలి, భానుమతిని చేరి ఏ రవళ్యం చెందేది.

అందుచేత, అతను సాధారణంగా సాయం సమయాలు వృథా చేసేవాడు కాదు. ఒక్కో సారి వర్షంలాంటిదొచ్చి తన ప్రయత్నాన్ని తినేసినప్పుడు అతనెంతో క్రుంగిపోయేవాడు. మరో సందర్భంలో చెవిటి ప్లీడరు స్టేషను వేపు వెళ్ళడం మానుకున్నప్పుడు, ఆయన కాలు రుద్దుకుని రెండు వాయించేద్దామనిపించేది. అయితే అతడి మనసులోని ఈ మాట చెప్పడూ అతనెవర్తోనూ చెప్పేవాడు గాదు.

ఏదో సందర్భంలో లోకనాథం దగ్గర నోరు జారిన క్షణంలో లోకనాథం ఎంతో ఆశ్చర్యపోవడం గమనించి తల వంచేసు కున్నాడు. లోకనాథం అప్పుడతని రహస్యాన్ని కరిచేడు. అతి విశ్వాస పాత్రమైన గుర్రాన్ని కొత్తు బుజ్జగించినట్టు బుజ్జగించేడు. తర్వాత తనవేపు తిన్నగా చూడమని ఆదేశించేడు. చిరంజీవి బెరుగ్గా అతనివేపు చూడు. లోకనాథం కుడికన్ను నొక్కి—టీ మూసి పళ్ళు తెరిచి నవ్వేస్తూ అన్నాడు.

"గాడ్! చిరంజీవి సామాన్యుడు కాదు"

నిజానికి చిరంజీవి సామాన్యుడేం గాదు. అతను బుద్ధిగా చదువుకునే క్లాస్ వన్ బుద్ధి మంతుడు. విద్యార్థుల్లోనూ, అధ్యాపకుల్లోనూ అతనికి విలువ వుండేది. ఏకనామి క్స్‌లో బ్రిలియంటని గొప్ప పేరూ వుండేది.

ఓ రోజు - ముసురుపట్టినా సాయంత్రం అద్దె గదిలో చిరంజీవి మనసు దిగులు చెందినవేళ భానుమతి అతని గుమ్మం దగ్గర ప్రత్యక్షమైంది. అతనప్పుడు కలవరపాటు చెందాడు. ఏంచేయాలో నిర్ణయించకనే ముందే భానుమతి చాలా ఖరారుగా అడిగే సింది.

"మీరేం అనుకోపోతే మీ ఎకనామిక్సు నోట్సు ఓ తడవ ఇవ్వండి. మళ్ళా రెండు రోజుల్లో ఇచ్చేస్తాను."

చిరంజీవి కేవలం నోట్సు ఒక్కటే ఇచ్చింతర్వాత చాలా బాధపడిపోయేడు. ఈ విధంగా నోట్సు ఇవ్వవలసి వస్తుందని ముందే తెలుస్తే ఎంచక్కా 'ప్రేమలేఖ' గూడా పొందుపరచే ఏర్పాటుచేసేవాడిని గదాని బాధపడిపోయేడు. ఈ ఉదంతం యావత్తూ లోకనాథానితో చెప్పి అతని ఉద్దేశాన్ని అడిగినప్పుడు మాత్రం తను చేసిన పనే సబబని తోచింది. లోకనాథం సృష్టి ధర్మాన్ని వివరించేడు.

"నువ్వు ప్రేమించిన మనిషి ఆడది.



అరది తలుచుకుంటే మగవా జాతకం బజారుపాలై పోవడం ఏమంత దుస్సాధ్యమైన కార్యం కాదు. అందున భానుమతి ప్లీడరుగా రమ్మన్నాయి. ప్రేమలేఖ ఆడనుంచి మగకి వొస్తేనే సుఖం. అంతేగా ఇట్నుంచి అటు వెళ్ళకూడదు చిరంజీవీ! హస్టీ స్టెప్స్ తీసుకోవద్దు."

ఆర్నెల్లు గడిచింతర్వాత అట్నుంచి ఇటు ప్రేమలేఖ రాకపోయినా, అటుకీ ఇటుకీ సన్నిహితత్వం ఎక్కువయ్యింది.

ఓ రోజు లోకనాథం చిరంజీవి అద్దె గదికి వొచ్చేడు. భానుమతి ఫోటోలు చూసేడు. అకస్మాత్తుగా గమనించి బయట కొచ్చి స్టేషను రోడ్డు వేపు నడక సాగించేడు. మరో అరగంటకి చెవిటి ప్లీడరుతోపాటు లోకనాథం భానుమతి వాళ్ళింటికి వెళ్ళడం చూచిన చిరంజీవికి ఏమీ అర్థమయిందికాదు.

అప్పారావుగారి పార్టీ పెద్దది. అందులో వారి హోదా ఇంకా పెద్దది. సంఘంలో వారి పేరు మహా గిరాకీగా వుండేది. వారు సంఘ సేవకులు; నిస్వార్థజీవులు, త్యాగధనులు, అపారమైన హృదయ వైశాల్యం కలవారు. ఈ దేశ స్వాతంత్ర్యంకోసం అనేకసార్లు జైళ్ళ కెళ్ళొచ్చేరు. దొరల కళ్ళల్లో పడి, హింసలను పూలదండలుగా స్వీకరించి భరించేరు. వారు దేశానికి ముద్దుబిడ్డలు.

ఆ సాయంత్రం వారి గంభీరోపన్యాసం ఆ ఊళ్ళో ఏర్పాటు చేయడం మూలంగా టి. బి. లో విడిది చేసేరు. వారితో పిచ్చాపాటీ మాటాడేందుకొచ్చిన ఊరి పెద్ద మనుషుల్లో చెవిటి ప్లీడరు ఉన్నారు. అప్పారావుగారు చెవిటాయనకి దూరబ్బంధువులని పెద్ద మనుషుల వరకే తెలుసును. చెవిటాయన పెదన్న కొడుకు, డిగ్రీ పుచ్చుకున్న వాడికేదైనా దిక్కుమాలి ఉద్యోగం వేయించమని అప్పారావుగారిని అడిగేరు. అప్పారావుగారంతా విని సోఫాలో కొంచెం సర్దుక్కూర్చున్నట్టు కూర్చుని అన్నారు:

"చూదాం. తప్పకుండా చేద్దాం. మీరెళ్ళ రండి. నేను కబురంపుతాను గానీ. మీ అడ్రస్సు సెక్రెటరీ కివ్వండి. మంచిది.... వెళ్ళరండి."

చెవిటాయన బయటకొస్తుండగా లోకనాథం ఎదురుపడ్డాడు. ఇద్దరూ కళ్ళతోనే ఏదో మాట్లాడుకున్న తర్వాత చెవిటాయన బయటకి వెళ్ళేరు. లోకనాథం లోపలి కొచ్చాడు. లోకనాథాన్ని అప్పారావుగారు చూస్తూనే రుద్రులయ్యారు. కోపంగానే అన్నారు గానీ, శీఘ్రంతో ఆ కోపం కొంచెం లోపించినట్లయింది.

"ఊ....అవునా ఒరేయ్! ఎలాగైనా పెదహాచివి. నేను నీ కిప్పటిగ్గాని గేపకం రాలేదనన్నమాట. నేనొచ్చి ఎంతసేపయిందిరా? ప్రజను వ్వెలిగించే రాజకీయాలు! ఇంతాలిస్యమా!"

".. .... ...."

"ఆఁ చదివేడుస్తున్నావా? లేక, దాన్ని నట్టేటిలో ముంచేస్తున్నావా? ఈ ఏడాదైనా మిటకస్తావా?"

"ఆఁ నేనే చదువుతున్నాను మావయ్యా!"

"ఒరేయ్ లోకం! దేనికైనా తెలివితేటలుండాలా, తెలివి! నేనో సలహా చెప్తాను!"

"చెప్పు మావయ్యా!"

"ఏఁ రేంలేదు! నీకూ, ఈ చదువుకీ పడకపోతే. వింటున్నావా? ముద్దుమోహము వినుము, నువ్వీ జన్మలో పాసవ్వలేవని నమ్మకముంచి, ఏమిటీ- చక్కగా కాపీకొట్టేయ్. కాపీకొట్టి పాసవ్వు. అంతే. తర్వాత నిన్నుంచి మెక్కించే బాధ్యత నాది. ఏమిటి విన్నావా?"

"విన్నాను మావయ్యా!" అన్నాడు వినయంగా.

వినయ విధేయతలు ప్రదర్శిస్తోన్న మేనల్లుణ్ణి చూచుకొని అప్పారావుగారు మురిసిపోయిన చిహ్నంగా తమ రొయ్య మీసాల్ని ఉంగరాలున్న వేళ్ళతో దర్జాగా దువ్వుతున్నారు.

ఆనక, ఆ మామా అల్లుళ్ళ మధ్య కమ్మటి విషయాలెన్నో కదిలేయి.

అప్పారావుగారున్న ఆ రెండు రోజులూ లోకనాథానికి క్షణం తీరుబడి చిక్కలేదు. మూడోనాడు సాయంత్రం, నాలుగు రోజుల క్రితం ఫ్రెండు గౌరీపతి ప్రెజెంట్ చేసిన 'సీసా' సీలు విప్పేడు.

సీసాలో మందు కొంచెం కొంచెంగా సోడాతో కలుపుకుని గొంతులో పోసుకుని, ఆ పైన ఇన్ని జీడిపప్పులు (కారంలో కలిపినవి) నమిలి సిగరెట్టు ముట్టించి హోల్డాలుపైన వెల్లకిలా పడుకున్నాడు. సరిగ్గా అదే సమయానికి చిరంజీవి అతని గుమ్మంముందు నించున్నాడు.

చిరంజీవిని చూచిం తర్వాత లేచి కూచుందా మనుకున్న లోకనాథం మరి లేచేందుకు ఓపికలేక అలాగే పడుకుని మత్తుగా అన్నాడు.

"సారీ బ్రదర్! బండికొంచెం వాడి దుకుతల్లో వుంది. గుర్రం వేగంగా పరిగెత్తోంది. వొచ్చి అలా కూచో!"

చిరంజీవి ఆశ్చర్యపోలేదు, గుమ్మంపక్కనే కూర్చున్నాడు.

"రెండురోజుల్నుంచీ నన్ను మావయ్య తినేశాడు. ఇప్పుడే నువ్వొచ్చేముందే నోరు తడుపుకున్నాను. కాస్ట్లీ వ్యవహారమేమో తొరగా తన్నేసింది. ఐయామ్ సారీ! ఫర్లేదు. వెళ్ళిపోకు కూర్చో! ఏమిటీ విషయం! బొత్తిగా కన్పించడమే మానేశావ్! భానుమతేమంటుంది!"

"నేనూ, ఆ ప్లీడరూ పోట్లాడుకున్నాం."

"సేసో! అవుతే జరిగిందన్నమాట ప్రళయం. ప్రేమలో ప్రళయం. వెరీగుడ్. ఈ దెబ్బ ఎలాగుంది నీకు?"

"నేను గది మారేను. అంగరవారి వీధిలోకి వెళ్ళిపోయేను."

"అంగరవారి వీధా? దజన్ట్ మేటర్ మరి! మహా అయితే మైలుదూరం. మంది కాదనుకుంటే పదిపైసలు పారేస్తే అద్దె సైకిలు."

"ఇవాళ నీతో మాటాడదామని వొచ్చేను నువ్వీ స్థితిలో వున్నట్టు తెలిస్తే మరోనాడొచ్చి వాయిదా వేసేవాడిని. వొస్తా పడుకో."

"గుడ్ డే బ్రదర్! బై .... తలుపేసి వెళ్ళిపో.... బై ....ఛీరియో... ప్రేమకోసమై వసనోనవెనేనానంవనినాసు...."

* * *

నాలుగేళ్ళ తర్వాత—

ఓ రాత్రి, ఖరీదైన క్లబ్బులో - ట్యాప్

లైట్ల క్రింద లోకనాథం కూర్చున్నాడు. అతని చేతిలోని పేకముక్కలు ఎందుకూ పనికిరాకుండా పోయేయి.

"ఆల్ కౌంట్. వెరీ బేడ్ డే ఫర్ మీ!"

సిగరెట్టు యాష్ట్రేలో కుక్కి ఒళ్ళు విరుచుకున్నాడు లోకనాథం.

"గంగులూ, తొందరగా టీ పట్రా!" అనికూడా అన్నాడు.

గుమ్మందగ్గిర నిద్రకి తూలుతూన్న గంగులు 'సంపుకు తింటన్నాడ్రా మొగుడు' అని విసుక్కున్నాడు.

లోకనాథం పక్కగా కూర్చున్న కొత్త సభ్యుడు బెరుగ్గా అడిగేడు:

"కెనై గో నౌ బాస్?"

కొత్త సభ్యుడికి మొన్నీ మధ్యనే పెళ్ళవటం మూలంగా, శీతాకాలపు రాత్రులెంత విలువైనవో గ్రహించగలిగేడు. ఆ విషయం టేబిల్ ముందు కూర్చున్న ఆసాములందరూ పసిగట్టేరుకూడాను. కానీ, కొత్త సభ్యుడు వెళ్ళిపోతానన్న మీదట లోకనాథం మండిపోయేడు. నొచ్చుకున్నట్టు కాకుండా యాంగ్రీగా అనేసినట్టు మాట్లాడేడు:

"నో....ఇంతెర్లీగా వెళ్ళిపోవటం బాగుండదు. గంట పదేగదూ అవుత. టౌన్లోనే భోజనం ముగించి వెళ్ళిపోదాం. బసవరాజింట్లో చేతులు కడుక్కోవాలని అందివాళ. మరి ప్రోగ్రాం మార్చేయకండి ..కమాన్ మిస్టర్ రావ్! చాలా అలస్యం ముక్కలేస్తూన్నారు మీరు. రెండు రౌండ్లు ఆడిపోతాం. వేగం పెంచండి. ఇలాగైతే తెల్లారిపోతుం దవతల. క్విక్."

పంచుతూన్న ముక్కల్ని ఆపి, లోకనాథం కళ్ళల్లోకి తీక్షణంగా చూసినమీదట సానునయంగా అన్నాడు రావు.

"వండరేమిటుంటే, ఇవాళ లోకనాథం గారు పూర్తిగా పేకాట పక్షి పోయారు. ఎనిమిదింటికే కార్లో కూచ్చునే లోకనాథంగారివాళ పదైనా కదలడంలేదు. ఇవాళ మీ మన సేం బాగోలేదా? పోండి. మీ దగిర గెల్చుకున్న డబ్బు ఆ పైసల్తో ముట్టచెప్పేస్తాంగాని నన్ను తొందర పెట్టకుండా వెళ్ళిపోండి బాబూ! నేను రోజూ లాగానే ముక్కలు పంచుతానంతే! నూరు ఆరైనా, ఆరు నూరైనా నా పద్ధతి చస్తే మార్చుకోనంతే!"

లోకనాథానికి క్షణంలో కళ్ళెర్రపడ్డాయి. సీట్లోంచి వేగంగా లేచి నించోడంతో టేబిల్ చుట్టూతావున్న జనం ఖంగారుపడిపోయేరు. రావుగూడా అంత విసురుగా లేవడంతో పెద్ద ప్రళయమేదో జరిగి తీరుతుందనీ అనుకున్నారు. కానీ, అదేం జరగలేదు. ఎంతయినా, అక్కడ జేరిన జనం కల్చరున్న పెద్దవాళ్ళాయె!



"థాంక్స్ టూమచ్ మిస్టర్‌రావ్! గుడ్ నైట్ జెంటిల్మెన్! గుడ్‌నైట్."

రావ్ మాటల్ని వినకుండానే లోకనాథం కారు దగ్గిరికి పరుగెత్తాడు. వెనకాతల సత్కారం సభ్యుస్తుదొన్న వైనం గమనించకుండానే కారు స్టార్టుచేసి, వేగం పెంచేడు. అక్కడ కదిలిన కారు మరో పది నిమిషాల్లో పది మైళ్ళ దూరంలోవున్న అఫీషియల్ కాలనీలో ఆగింది.

కారుదిగి అందమైన భవంతిలోకిఅడుగు పెట్టేడు లోకనాథం. తనెదురుగా వున్న సోఫాలో ముచ్చటగా కూచుని పుస్తకం చదువుతుంటోంది భానుమతి. లోకనాథం బూటుతీసు విప్పుకుంటో ఆ పుస్తకావి పరీక్షగా చూసేడు.

'థర్డ్‌క్రీచర్' అని మనసులో అనుకున్నాడు.

పుస్తకాన్ని సోఫాలో ఓ మూల గిరాటేసి భానుమతి లేచి విరుచుని వయ్యారంగా వొళ్ళు విరుచుకుంది.

"నా కర్మంకాదు భానూ! వాడింత గొప్పగా రాసేయగల దిట్టా? ఏమిటి రాస్తాడేమిటి? చెత్త ప్రేమకథలేగా? ఇంకా ఏమైనా రాస్తాడా?"

భానుమతి జవాబివ్వలేదు.

"ఈ సోకాల్డ్ చిరంజీవి నాలుగేళ్ళ కితం నా నీడలో బ్రతికేవాడు. ఫూల్!"

"ఇప్పుడు పదిమంది దృష్టిలో పడ్డాడు. అదే తేడా!" అన్నది భానుమతి.

"నన్నడుగుతే వాణ్ణి మెచ్చుకునే ప్రతి నన్నాసీ పెద్ద ఫూల్! ఈ వెధవకి రేపు టౌన్‌హాల్లో పెద్ద ఎత్తున సన్మానం. సచ్చీ పిటీజ్! నాలుగు ముక్కలు రాసుకునే ప్రతి మురికి వెధవలకీ సన్మానాలు! సన్మానాలు! ఏం పొడుస్తున్నారు వీళ్ళంతా"

భానుమతి గబగబా నవ్వేసి అడిగింది.

"నాకు తెలీకడుగుతాను. రేపా సభలో మీ రిలాగే మాటాడేస్తారేమిటి ఖర్మ? సభాధ్యక్షులు సభా మర్యాదని పాటించి తీరాలి సుమండీ!"

ఈ హెచ్చరికతో మరింత మండిపడి పోయేడు లోకనాథం.

"నా మొహాకి ఉరివేసి తమాషా చూస్తున్నారు. ఈ బతవరా జోకదు. నా పాలిట యముడైపోయే దవతల వాడు నాకు మంచి ఫ్రెండవటం మూలంగా ఈ తతంగం యావత్తూ నా కొంపకి తెచ్చిపెట్ట స్కౌండ్రల్. షూట్ చేసి పారేద్దును పెద్దముండావాడు చచ్చిపో గలడని వూరుకున్నాడు. అంత పెద్దమనిషి ముందు 'నో' అంటే గీర అనుకుంటాడని మోడస్టీకోసం వుస్సన్నాను. వాడికి సన్మానం, నాకు శ్మశానం. డేమ్‌హెల్. పెద్దవాళ్ళకి బుద్ధి బుడత వసలు."

తాయారవ సీళ్ళు తోడినట్లు వినయంగా చెప్పింది. అయినా అతనా రాత్రి స్నానం చేయను పైగా భోజనమూ చేయలేదు.

ఉదయం ఆఫీసుకి ఫోన్ వచ్చింది. హోటల్ ఊటీలో కవై రెండో గదిలో చిరంజీవికి విడిది ఏర్పాటు చేశార్ట. వెళ్ళి కలుసుకుని ఏర్పాట్లు చూడవలసిందిగా కంపెనీ డైరక్టరు టంగరాజా లోకనాథాన్ని ఫోన్‌లో కోరేడు.

హోటల్ ముందు కారు దిగిన లోకనాథం మనసులో ఏడుస్తూనే ఇరవై రెండో గది దగరికి చేరేడు. అప్పుడే గదిలోంచి నలుగురు మనుషులు బయటకు రావటంచూచి తన 'ఆఫీసరు' హోదా మట్టికలిసినంతగా బెంగపడిపోయేడు. గదిలోకి అడుగుపెట్టి చూసేడు.

తళతళా మెరిసిపోతున్నాడు చిరంజీవి. తెల్లగా, బొద్దుగా, అందంగా కనిపించే దతను. ఇంకా పెరిగిపోయిన మనిషి లాగానూ కనిపించేడు. 'అసాధ్యుడు' అనుకున్నాడు లోకనాథం. 'వెధవ, బాగుపడి పోయేడు' అని కూడా అనుకున్నాడు.

లోకనాథాన్ని చూస్తూనే లేచి నించున్నాడు చిరంజీవి. లోకనాథం తన చేతిని ముందుకి చాపేడు. ఆ చేతిని మృదువుగా తాకేడు చిరంజీవి.

"క్షేమమా?" అడిగేడు చిరంజీవి.

"ఆహా." అన్నాడు లోకనాథం.

ఇద్దరూ కూర్చున్నారు. చిరంజీవి దగ్గిరున్న సిగరెట్లు ముట్టించుకున్నారు. పొగ వొదులుతూ అన్నాడు చిరంజీవి:

"నాలుగేళ్ళయింది కదూ!"

"అవును."

"భానుమతి క్షేమమా?"

"క్షేమమే!"

రెండు నిమిషాలు మౌనంగా గడిచినా, లోకనాథం చిరంజీవి కోసరం ఏర్పాట్లని వాకబు చేయలేదు. మళ్ళా చిరంజీవే మాట్లాడేడు.

"పిల్లలా?"

"లేరు."

"నాకు పిల్లలంటే మహా సరదా! వాళ్ళతో స్నేహం బలే తమాషాగా ఉంటుందిలే. ఒక చిన్న జోక్ చెప్పేదా?"

"బోర్! నసపెట్టకుండా కాసేపేదైనా మాట్లాడు. అన్నట్టు నీ కెంతమంది పిల్లలూ?

"లేరు"

"వెరీగుడ్! మనిద్దరం ఒకే పడవ ఎక్కాం."

"కాదు."

"అదేమిటి?"

"రెండు పడవలు. నీపడవలో భానుమతి వుంది. నా పడవలో నేనొక్కణ్ణీ వున్నాను."

"పెళ్ళికాలేదా?"

"ఇంతలోకాదు. నాకు, పిల్లల్ని కనిపెట్టగల అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలని వుంది. అందుచేత ఆ వేటలో వున్నానింకా."

"నీ కిక్కడ చేసిన ఏర్పాట్లు బాగున్నాయా?"

"నిక్షేపంగా వున్నాయి."

"నాతో ఇంకా ఏమైనా మాట్లాడతావా?" లేచేందుకు సిద్ధపడి అడిగేడు లోకనాథం.

"నాకు, నువ్వంటే విపరీతమైన గౌరవముండేది."

"ఇటీవాల్రైట్ చిరంజీవీ! నీ యంత్రం మళ్ళా సభలో కలుసుకుందాం." అన్నాడు లోకనాథం లేచి నుంచుని.

"ఓ.కె.!" అన్నాడు చిరంజీవి నవ్వునే.

లోకనాథం వెళ్ళిపోయిం తర్వాత చిరంజీవి తన డైరీలో ఇలా రాసుకున్నాడు.

'లోకనాథం వొచ్చి వెళ్ళాడు. ఈ అవకాశం కోసం నేను చాలాకాలం ఎదురు చూసేను. అతనొచ్చి రావడంతోనే గొప్ప టార్చర్ యిచ్చి పారేశాను. తర్వాత జాలి కలిగింది. నన్ను వంచించిన లోకనాథం వొట్టి అర్భకుడనే నిర్ణయానికొచ్చేను. భానుమతినీ ఏడిపించాలని వుందిగాని, ఆడ కూతురు కన్నీరు పెడితే, నేను సుఖించలేనేమో ఏమో ?'

ఆ సాయంత్రం సన్మాన సభ మహా వైభవోపేతంగా జరిగింది. ఆ సభలో చిరంజీవి గురించి చాలా ఇంపుగా మట్లాడేడు లోకనాథం.

"ఇతన్నాకు బాగా తెలుసు. చాలాకాలం వరకూ మేమిద్దరూ కలిసి చదువుకున్నాం. అప్పట్లోనే అనుకున్నాను. ఇతనింత గొప్ప రచయితై పోగలడని. కనక ఇప్పుడిక్కడ మీ సమక్షంలో ఇంతెత్తు ఎదిగిన చిరంజీవిని చూచి నేనేం ఆశ్చర్యపడిపోను. అయితే నా మిత్రుడు, నా సహపాఠి, గుణవంతుడూ అయిన చిరంజీవిని మీ రందరూ ఇంత ఘనంగా సన్మానించడం చూచినేను గర్విస్తున్నాను."

అప్పుడక్కడ వేదికమీదున్న చిరంజీవి మెల్లిగా నవ్వుకున్నాడు. 'మేనమామనే మరపించిన ఓ లోకనాథమా! నువీ వూళ్లో ఆఫీసరువై ఏం సాధిస్తున్నావో గాని, రాజకీయంలోనైతే మీ మేనమామనే అతన్ని వాడివి గదరా !" అని లోలోన అనుకున్నాడు.

సభ పూర్తయింతర్వాత లోకనాథాన్ని అడిగేడు చిరంజీవి —

"భానుమతిని తీసుకురాలేదేం ?"

"రానన్నది"

"కోస్తున్నావ్ !"

"నాన్సెన్స్."

"పోపీలే. ఇప్పుడు నేనే మీ యింటి కొస్తాను. తీసుకెళతావా ?"

"కుదరదు. నే నర్జంటుగా పొన్నూరు వెళ్ళాలి. మరోనా డెప్పుడైనా చూద్దాం."




చిరంజీవి వేదాంతిలా తలూపేసేడు.

రైలు బయలుదేరేముందు చిరంజీవి ప్లాటుఫారమ్మీద నించున్నాడు. అతని చుట్టూ అతని అభిమానులు నించున్నారు. వాళ్ళందర్తోనూ అతను చేయి వూపుతుంటో, బిగ్గరగా నవ్వుతూ మాట్లాడుతున్నాడు. మాటాడుతూన్న మనిషి కాస్తా ప్లాటుఫారం చివర్లో లోకనాథం కనిపించడంతో తక్కున మరి మాట్లాడడం ఆపేసేడు.

లోకనాథం చిరంజీవి దగ్గిరికొచ్చి, చిరంజీవి చేతిలో ఓ కాగితం ముక్క ఉంచేడు.

రైలు కదిలింతర్వాత తీరుబడిగా చదువుకో. ఒకే బై."

తను చెప్పదలుచుకున్న దంతా రెండు ముక్కల్లో చెప్పిపారేసి, ఎలా వొచ్చినవాడు అలానే వెళిపోయేడు లోకనాథం.

రైలు కదిలింతర్వాత. సీట్లో కూర్చుని చీటీని విప్పేడు చిరంజీవి. దాన్లో ఇలా ఉంది :

"నువ్వు మేడిపండువని ఇప్పుడే అర్థమైంది. నా విషయం నీకు తెలుసు. నేను కేవలం భానుమతి కోసమే చదివేను, భానుమతి కోసమే మావయ్యని ఆశ్రయించి పెద్దవాడినయ్యేను. భానుమతిని పెళ్ళి చేసుకుని, ఒక హోదాని నా భార్యకు కొని పెట్టేను. నే చేసినది, చేసేది — అంతా భానుమతి సుఖం కోసమే. మే మిప్పుడు సుఖంగా ఉన్నాం. నువ్వు మాకు, ముఖ్యంగా భానుకి గుర్తు రాకూడదు. నిన్ను చచ్చిపోమని నేను చెప్పను. నువ్వూ పెళ్ళి చేసుకో. నీ బ్రతుకు నువ్వు బ్రతుకు. మళ్ళా ఇటుపేపు వొచ్చేందుకు ప్రయత్నించకు. ఒచ్చినా — ఈ సన్మాన వ్యాపారం సాగించకు. ఇది నా రిక్వెస్టని భ్రమిస్తే, నేనేం నొచ్చుకోను. మళ్ళీ మాక్కనిపించ కొరేయ్ !"

చిరంజీవి చీటీని ముక్కలుగా చేసి కిటికీ ద్వారా బయటకువిసిరేడు. సిగరెట్టుముట్టించి 'ఇంత' పొగని బరువుగా వొదిలేడు.

ఈ భూమ్మీ దనేకమంది పుట్టి పెరిగినట్టే భానుమతీ పుట్టి పెరుగుతోంది. కానీ, కోటి కోట్లాది జనాభాలో ఇద్దరు 'మనుషులు' కేవలం ఈ భానుమతి మూలకంగా ప్రయోజకులైన (కారణ మేదైనా కావచ్చు) వైనం విన్నప్పుడు నేనెంతో ఆశ్చర్యపోతుంటాను. నా కప్పుడు భానుమతి అతి సామాన్యమైన స్త్రీగా తోచదు.

***